# BLANKET DISTRIBUTION

The NSS students of URCET, Telaprolu under the supervision of the college NSS officer Dr.V.Sriharibabu celebrated the New Year on dec31, 2024/Jan1, expressed their generosity by distributing 300 blankets and fruits to the road side orphans at Benz circle, Patamata, Ramvarppadu Ring,Vuyyuru, Gudivada, Eluru and Gannavaram.

On this occasion the principal of the college said that one could enjoy oneself by helping the poor and encouraged the students to participate vigorously in this type of service schemes.

The college chairman, Director and Principal appreciated the volunteers.












# సాక్షి

## దుప్పట్లు పంపిణీ

**ఉంగుటూరు:** మండలంలో పలు గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. పలువురు నూతన వస్త్రాలను ధరించి నూతన సంవత్సరం అంతా మంచి జరగాలని దేవాలయాల్లో, చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తేలప్రోలులోని ఉషారామ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తేలప్రోలు, గన్నవరం, రామవరప్పాడు, బెంజ్ సర్కిల్ తదితర ప్రాంతాల్లో రహదారి పక్కన పడుకుని ఉన్న నిరుపేదలకు దుప్పట్లు, ఫ్రూట్స్ పంచి పెట్టారు. విద్యార్థులను కళాశాల చైర్మన్ రాంబ్రహ్మం, ప్రిన్సిపాల్ జీవీకేఎస్వీ ప్రసాద్ అభినందించారు.



దుప్పటి అందజేస్తున్న ఉషారామ విద్యార్థులు



02/01/2024 | Vijayawada(Penamaluru) | Page : 9
Source : https://epaper.sakshi.com/



## రోడ్డుపై పడుకున్న యాచకులకు దుప్పట్లు ,పండ్లు
# అందజేసిన ఇంజనీరింగ్ విద్యార్థులు

**గన్నవరం ,జనవరి 1 ప్రభ న్యూస్ డైలీ** ఉషారామ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు రోడ్లపై పడుకున్న యాచకులకు దుప్పట్లు ,పండ్లు పంపిణీ చేశారు. ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషారామ ఇంజనీరింగ్ కళాశాల ఎన్.ఎస్.ఎస్.విభాగం నేతృత్వంలో నూతన సంవత్సరం పురస్కరించుకుని తేలప్రోలు ,గన్నవరం ,రామవర్పపాడు,బెంజీసర్కిల్ ,వన్ టౌన్ ,ఉయ్యూరు తదితర ప్రాంతాల్లో ఉన్న యాచకులకు ,రోడ్లప్రక్కన ఉన్న పేదలకు 300మందికి అందజేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసాద్ నూతన సంవత్సర సందర్భంగా ఇంజనీరింగ్ విద్యార్థులు ఇలా ముందుకు వచ్చి సాయం చేయాలనుకోవడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ రాజశేఖర్ ,పోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీహరి బాబు తదితరులు పాల్గొన్నారు

# ఆపన్న హస్తాలు

**గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే :** ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషా రామా ఇంజినీరింగ్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు విజయవాడ పరిసర ప్రాంతాలకు చెందిన ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఏటా డిసెంబరు 31వ తేదీ సుమారు నలభై మంది విద్యార్థులు బృందాలుగా ఏర్పడి నిరాశ్రయులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేయడం ఆనవాయితీగా పెట్టుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి.. ఉయ్యూరు, గన్నవరం, పెనమలూరు, విజయవాడ నగరం, పరిసర ప్రాంతాల్లో రోడ్ల వెంట జీవనం సాగిస్తున్న సుమారు 300 మంది వృద్ధులకు దుప్పట్లు అందించారు.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న విద్యార్థులు

ఆంధ్రప్రభ

# సేవా కార్యక్రమాలతోనే సంతృప్తి:డాక్టర్ జీవీజేఎస్‌వీ ప్రసాద్



**ఉంగుటూరు,జనవరి 1 (ప్రభన్యూస్) :** పండుగలు,పర్వదినాల్లో సేవా కార్యక్రమాలు చేస్తేనే ఎంతో సంతృప్తి కలుగుతుందని ఉషారామ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జివికెఎస్‌వి ప్రసాద్ అన్నారు. ఆంగ్ల నూతన సంవత్సరం పురస్కరించుకుని తేలప్రోలు ఉషారామ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శని,ఆది వారాల్లో తేలప్రోలు,గన్నవరం,రామవరప్పాడు,బెంజ్‌సర్కిల్,ఒన్‌టౌన్, ఉయ్యూరు తదితర ప్రాంతాల్లో రోడ్ల పక్కన ఫ్లాట్ ఫారాలపై ఉండే అభాగ్యులు,నిరుపేదలు,యాచకులకు,వృద్ధులకు 300 మందికి దుప్పట్లు,పండు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులను కళాశాల చైర్మన్ సుంకర రామబ్రహ్మం,డైరెక్టర్ డాక్టర్ కె.రాజశేఖరరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వి.శ్రీహరిబాబు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

02/01/2024 | Krishna | Page : 15
Source : http://epaper.prabhanews.com/